# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

జనవరి - 2017 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


## భయపడక సంతోషించి గంతులు వేయుము

**దేశమా, భయపడక సంతోషించి గంతులు వేయుము, యెహోవా గొప్ప కార్యములు చేసెను** (యోవేలు 2:21).

యోవేలు ప్రవక్త ప్రవచనాత్మకంగా ఈ మాటలు ఈ గ్రంథంలో పరిశుద్ధాత్మ ప్రేరణ ద్వార గ్రంధస్తం చేసి పెట్టాడు. ఈ రెండవ అధ్యాయం మొదటివచనం నుండి గమనించినట్లయితే ఉపవాస ప్రార్ధనల గురించి ప్రభువు మాట్లాడుతున్నాడు. వ్రతదినము చాటించాలి, పిల్లలేమి పెద్దలేమి సమాజముగా సమకూర్చబడాలి, ఉపవాస ప్రార్ధన జరుగుతుందని గ్రామాలలో పట్టణాలలో దేశములో చాటింపు జరగాలి, యాజకులేమి, పిల్లలేమి, పెద్దలేమి, వృద్దులేమి అందరూకూడా వ్రతదినం అనగా ఉపవాస దినమును ప్రతిష్టించి ఉపవాసముండి నా సన్నిధిలో ప్రార్ధన చేయాలి అని యోవేలు రెండవ అధ్యాయములో వ్రాయబడి వుంది.

ఎందుకు ఉపవాసం చేయమంటున్నాడని ధ్యానిస్తే దేవుని ఉగ్రత ప్రజల మధ్యలోనికి రానైయుంది, దేవుని యొక్క శాపం, దేవునియొక్క తీర్పు ప్రజల

మీదికి రానైయుంది. ఆ తీర్పు తెగులు రూపంలోనే రావచ్చు, కరువు రూపంలోనే రావచ్చు, దేవునితీర్పు ప్రజల మధ్యలోనికి వచ్చి ప్రజలను సంహరిస్తుంది. గనుక దేవుడు అంటున్నాడు వ్రతదినాన్ని చాటించండి, ఉపవాస దినాన్ని ప్రకటించండి. నా ప్రజలందరు సమాజంగా కూడి నా సన్నిధికి రావాలి. అంగలార్చాలి కన్నీరు కార్చాలి. అప్పుడు నేను మీ ఉపవాస ప్రార్థన విని మీ కన్నీటిని తుడిచి మీరు రొమ్ముకొట్టుకొని ఏడ్వడం చూసి, మీ మీదికి రావలసిన తెగులు, శాపం, కరువు, సునామి, క్యాన్సర్ మరణం ఏదైతే ఉందో అది నేను రాకుండా చేస్తాను.

ప్రియమైన దేవుని బిడ్డలారా, 2016 సంవత్సరము మన జీవితములోనుండి దాటిపోయినది. నీళ్ళు ప్రవహించినట్లుగా దినములు ప్రవహించిపోయాయి. దాటిపోయిన నీరు వెనుకకు రాదు. దాటిపోయిన సూర్యుడు వెనుకకు రాడు. దాటిపోయిన కాలం తిరిగి వెనుకకు రాదు. ఒక నూతనమైన సంవత్సరము 2017లో ప్రవేశించాము. గడచిన 2016 సంవత్సరమంతా మీరు మమ్మల్ని నడిపించారు. ఈ నూతనమైన 2017 సంవత్సరములో మా యెడల మీకున్న సంకల్పమేమిటి? మా యెడల మీకున్న ఉద్ధేశాలు ఏలాంటివి? అని మొకరించి దైవసన్నిధిలో ఉపవాసం ఉండి కనిపెట్టినప్పుడు దేవుని ప్రజలమైన మనందరికి దేవుడు సంతోషభరితమైన వాగ్ధానమును అనుగ్రహించాడు. **"దేశమా, భయపడక సంతోషించి గంతులు వేయుము, యెహోవా గొప్ప కార్యములు చేసెను (యోవేలు 2:21)".**

ఎందుకు దేశమా అని మాట్లాడుతున్నాడు? గంతులు వేయుమంటున్నాడు, సంతోషించుమంటున్నాడు. ఎందుకు సంతోషించుమంటున్నాడంటే యెహోవా నీ పట్ల గొప్ప కార్యములు చేయబోతున్నాడు. ఈ వాగ్ధానమును తన ప్రజలమైన తన స్వాస్థ్యమైన మనతో నేను **గొప్ప కార్యాలు** చేయబోతున్నానని తెలియజేస్తున్నాడు. దేశమా అంటే

ఏమిటి? పెద్దలు అన్నారు "దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్". ఇక్కడ దేశమంటే దేవుని సంఘం. దేవుని సంఘాన్ని ఒక దేశముతో పోల్చుతున్నాడు. దేశమని పిలువబడుతున్న దేవుని సంఘమా, దేవుని ప్రజలారా, యేసురక్తంలో విమోచింపబడిన క్రొత్త నిబంధన సంఘమా, దేవుని స్వరాన్ని ఆలకించు. రాబోయే దినాలన్ని మంచి దినాలని మీరు అనుకుంటున్నారా? కావు. అవి చీకటి దినాలు, సూర్యుడు నలుపు, చంద్రుడు ఎరుపుఅయ్యే దినాలు, భూకంపం, సునామి వచ్చేదినాలు. పంచభూతాలు అనగా శక్తులు చలరేగే దినాలు. దుష్టుడైన సాతాను ఎవరిని మ్రింగుదునా అని గర్జించు సింహము వలె తిరుగుతున్నాడు. వాడు గర్జించు సింహంవలె తిరగడం చూసి వాని ఆలోచనలు దేవుడు గ్రహించినవాడై సంఘమా! గర్జించు సింహంవలె వాడు నీ కుటుంబం మీదికి వచ్చినా, నీ పంటను పాడుచేయాలని, నీ పిల్లలను పాడుచేయాలని నీ జీవితాన్ని సర్వ నాశనం చేసి నీ బ్రతుకంతా రోడ్‌మీదికి ఈడ్వాలని నీ దగ్గరికి వచ్చినా, సంఘమా! దేశమా! భయపడకు సంతోషించి గంతులు వేయుము.

ఈ భయపడకు అనే పదం పరిశుద్ధ గ్రంథములో 365 సార్లు వ్రాయబడినది. సంవత్సరానికి 365 రోజులు. రోజుకు ఒక వాగ్ధానం చొప్పున అంటే ప్రతిరోజు ఒక భయం లేని విశ్వాసిగా ధైర్యంగా ఈలోకంలో మనం జీవించాలి. లోకంలో సంభవింపబోయే అనేక రకాల పరిస్థితుల మధ్యలో భయపడక పిరికివారు కాకుండా, కలవరపడకుండా బ్రతకాలని, ధైర్యంగా ఉండాలని మనలను ప్రేమించి ఈ వాగ్దానం చేస్తున్నాడు. కావున దేనికి భయపడకుండా బ్రతకడమే దేవుని చిత్తము.

చాలా మందికి రకరకాలైన భయాందోళనలు ఎదురు అవుతాయి. ఈ మధ్యలో అయితే నోట్ల రద్దువల్ల అనేకులు డబ్బును గూర్చిన భయానికి గురి అవుతున్నారు. ఇదే కాదు వారి భవిష్యత్‌ను గూర్చిన భయానికి గురి అవుతున్నారు.

ఇలా రకరకాలుగా భయాలు మనల్ని భయపెడ్తున్నాయి. మరణమే నిన్ను భయపెట్టినా, వ్యాధియే నిన్ను భయపెట్టినా? మాంత్రిక శక్తులే నిన్ను భయపెట్టినా, అవమానం నిందలే నిన్ను చుట్టుముట్టినా, నీకు ఉద్యోగం రాకపోయినా, గర్భఫలం లేకపోయినా, వ్యాపారంలో నష్టమే కలిగినా నీవు భయపడకు.

భయపడుతూ భయపడుతూ ఎన్ని సంవత్సరాలు బ్రతుకుతావు? అందుకే ప్రభువు అంటున్నాడు సంఘమా! నీవు ఎవరో తెలుసా? నీవు నా స్వాస్థ్యానివి, నీవు నా కుమారునివి, నా కుమార్తెవు, నేను ఏర్పరచుకున్న బిడ్డవు నా రక్తం చేత నిన్ను కడిగాను, నీ పాపములను నేను శుద్ధీకరించాను, విమోచన క్రయధనముగా నీ కోసం 39 కొరడాదెబ్బలు తిని, నేను నిన్ను విమోచించాను. నీవు ఏ విషయంలో భయపడనవసరం లేదు. ఇంతవరకు భయపడుతూ, భయపడుతూ బ్రతికారేమో, పాపం చేసే వానికి భయం ఉంటుంది కాని పరిశు ద్ధులకు భయం ఉండదు. భయములేనివారు ఈ భూమిమీద ఎవరో తెలుసా? క్రీస్తు రక్తంలో కడుగబడిన సంఘవిశ్వాసులే భయము లేని ప్రజలు. అందుకే ప్రభువు అంటున్నాడు ఈ లోకమే భయంకరమైన లోకం, ఈ లోకములో జరుగుతున్న కార్యాలు భయంకరమైనవి. వాటిని చూసి భయపడకు, ధైర్యంగా జీవించు. కుటుంబ సమస్యలైనా, భార్యా భర్తల మధ్యలో గొడవలె అయినా, కోర్టు సమస్యలే అయినా, మరణకరమైన వ్యాధియైనా, అప్పులే అయినా, ఆర్థిక సమస్యలే అయినా ఏ సమస్యయైనా ఏది నిన్ను కలవరపరుస్తుందో దేవుడు అంటున్నాడు అది ఏ సమస్య అయినా దాన్ని చూసి నీవు భయపడకు. ఎందుకంటే నేను నిన్ను ధైర్యపరచడానికి నీ నడుము కట్టడానికి నేను సింహాసనం విడిచి సిలువకు దిగివచ్చాను.

ఒక సహోదరుడు నా దగ్గరకు వచ్చాడు. చాలా భయపడిపోతున్నాడు. ఏమైంది బ్రదర్ అని అడిగాను జవాబు చెప్పడానికి భయపడుతున్నాడు. నీకు

ఏమైంది ఎందుకు భయపడుతున్నావని నేను అడిగినప్పుడు అయ్యా నేను మందిరానికి వస్తున్నప్పుడు ఏదోఒక చీకటి నన్ను వెంటాడింది. అయితే నేను మందిరములో అడుగుపెట్టగానే ఆ చీకటి భయటికి వెళ్ళింది. వెళ్ళిన ఆచీకటి మందిరం బయటనుండి నన్ను భయపెడ్తుందని చెప్పాడు. నాకైతే ఏమి కనిపించడం లేదు. ఆ వ్యక్తి అంటాడు అయ్యగారు ఆ ఆకారము అదిగో అక్కడ నిలబడి వుంది చూడండి అన్నాడు. అప్పుడు నేను గమనించి భయపడకు మనకు గొప్ప దేవుడున్నాడు. అని చెప్పి ఆవ్యక్తి మీద చెయ్యిపెట్టి యేసునామమున ప్రార్థన చేసాను మరుక్షణం సహోదరుడు స్వస్థత పొందుకున్నాడు. ఆ చీకటి వెళ్ళిపోయింది. ఇలా భయపడకు ధైర్యంగా ఉండుమని ఎవరు చెప్పగలరు? మీ అన్న చెప్పగలడా? నీ బంధువులు చెప్పగలరా? స్నేహితులు చెప్పగలరా? ఒకవేళ ధైర్యం చెప్పినా మహా అంటే 5 నిమిషాలు తాత్కాలికమైన ధైర్యాన్ని ఇస్తారు. అయితే మన ప్రభువు ఇచ్చే ధైర్యం ముక్కులో శ్వాస ఉన్నంత వరకు మనలో నిలిచియుంటుంది. అందుకే దేవుడు అంటున్నాడు భయపడకు. ఏ సమస్యకు భయపడకు, ఏ చీకటికి భయపడకు, ఏ మాంత్రిక శక్తికి భయపడకు. నీవు సంతోషించి గంతులు వేయు. ఎందుకో తెలుసా? దేవునివాక్యం సెలవిస్తుంది నేను నీ జీవితములో గొప్పకార్యాలు చేయబోతున్నాను.

మీతో ఒక సంగతి చెప్పనియ్యండి. 420 సంవత్సరాలు ఇనుప సంకెళ్ళతో కట్టబడి బానిస బ్రతుకు బ్రతుకుతున్న వారిని విడిపించడం ఎవరి తరం కాలేదు. కఠినమైన బానిసత్వం అనుభవించారు. వీరు ఎవరో తెలుసా? దేవుని స్వాస్థ్యమైన ఇశ్రాయేలు ప్రజలు. దేవుడు ఒక దైవజనున్ని వారి మధ్యలోనికి పంపి ఏ చక్రవర్తి చేతిక్రింద అణిగిపోయి బానిసత్వాన్ని అనుభవిస్తూ, చెరసాలను, శ్రమలను, నిందలను, అవమానాలను అనుభవిస్తూ బ్రతుకుతున్నారో ఈ ఇశ్రాయేలు ప్రజల

దగ్గరికి సేవకున్ని పంపి, వారిని విడిపించడానికి దేవుడు కార్యాలు చేయడం ప్రారంభించాడు. ఫరో- ఎవరు నీవు అని అన్నాడు. నాపేరు మోజెస్. దేవుని పక్షమున నిలబడి నేను నీ దగ్గరికి వచ్చాను. ఫరో నా మాట శ్రద్ధగా విను నీ దగ్గర గోషేను ప్రాంతంలో గడచిన 420 సంవత్సరముల నుండి బానిసత్వంలో ఉన్న ఇశ్రాయేలు ప్రజలను విడిపించి వారిని పాలు తేనెలు ప్రవహించే దేశానికి దేవుడు తీసుకువెళ్ళమని చెప్పాడు కాబట్టి ఫరో నీవు అడ్డురాకూడదు. వారిని తీసుకువెళ్తాను. ఆసమయంలో మోషే చెప్పిన మాట ఫరో వినలేదు. నేను వారిని పంపను అని అన్నాడు. మోషే వెళ్ళి నైలు నదిలో ఉన్న నీళ్ళను తన చేతిలో ఉన్న కర్రద్వారా ఆనీళ్ళను రక్తపు నీళ్ళుగా మార్చేసాడు. భయంకరమైన దూలి, మిడుతలు కమ్ముకొనునట్లుగా ఐగుప్తు సామ్రాజ్యమంత కటికమైన చీకటి కమ్ముకొనునట్లుగా చేసాడు, ఐగుప్తు దేశములో కప్పలు రప్పించాడు. ఎక్కడ చూసినా కప్పలే కప్పలు. ఫరో దేవున మాటవినడం లేదు నేను పంపను అంటున్నాడు. చివరికి ఐగుప్తు దేశములో ప్రథమఫలమైన జేష్ట సంతానం అనగా ఫరో కుమారుడు మొదలుకొని ఐగుప్తు దేశములో ఉన్న ప్రథమ సంతానం అంతా చనిపోయేటట్లుగా దేవుడు చేసాడు. ఏ ఇంటి గడప తట్టిన వారి ప్రథమ ఫలం (మొదట పుట్టినవారు) చనిపోయారు. ఏ ఇంటిలో చూసిన ఏడుపే. ఏ ఇంటిని తట్టినా రోధనే. మహా రోధనతో ఐగుప్తు దేశమంతా నిండిపోయింది.

అప్పుడు ఫరోకు బుద్ధివచ్చి గుండె పగిలినవాడై అంటాడు మాదేశాన్ని మా దేశ ప్రజలను ఆశీర్వదించి మీరు దయచేసి దేశాన్ని విడిచి వెళ్ళిపోండి అని అన్నాడు. ఇశ్రాయేలు ప్రజలు గంతులు వేయుచు వెళ్ళిపోయారు. ఎందుకు గంతులు వేసారో తెలుసా? స్వాతంత్ర్యం వచ్చింది. బానిసత్వపు బ్రతుకు నుండి విమోచన దొరికింది. ఇశ్రాయేలీయుల పట్ల గొప్పకార్యాలు చేసిన దేవుడు నీ జీవితములో ఈ నూతన సంవత్సరములో ఏన్నో ఆశ్చర్యకార్యాలు దేవుడు

చేయబోతున్నాడు. నీ జీవితములో దేవుడు చేసే గొప్పకార్యాలనుబట్టి నీవు గంతులు వేస్తావు.

అబ్రహాము జీవితములో కూడా గొప్ప కార్యాలు చేసాడు, గొప్పజనముగా చేసాడు. గొప్ప వంశముగా చేసాడు. సాధారణంగా ఎవరి కుటుంబము కూడా ఒక దేశముగా మారలేదు కాని అబ్రహాము ఇంటివారందరు కలిసి ఒక దేశముగా ఏర్పడింది. ఈరోజు ఇశ్రాయేలు జనాంగముగా పిలువబడుతున్న దేశం ఒక అబ్రహాము సంతానమే.

రూతు జీవితంలో కూడా దేవుడు గొప్పకార్యాలు చేసాడు. యవనకాలములో భర్త చనిపోయాడు. పరాయిదేశానికి వెళ్ళి పరిగే ఏరుతుంది.ఆ ఊరిలో గొప్ప ధనవంతుడు ఉన్నాడు. అతను రోడ్‌మీద నడుచుకుంటూ వెళుతూవుంటే అందరు లేచి నిలబడ్తారు. మంచి మాట మర్యాదలు కలిగిన వ్యక్తి. ఈ విధవరాలు ఆయన పొలానికి వెళ్ళి పరిగె ఏరుతుంటే యజమానియైన బోయాజుతోనే దేవుడు వివాహాన్ని జరిగించాడు. ఎవరైన ధనవంతుడు అడుక్కునే వాళ్ళను, పేపర్లు ఏరుకునే వారిని పెళ్ళి చేసుకుంటారా? కాని రూతు బోయాజుకు భార్యాగా మారింది, యజమానురాలైంది. ఇప్పుడు ఆమె ఇంటిలో పనివాళ్ళు ఉన్నారు. దేవుడు రూతు జీవితములో గొప్పకార్యాలు చేసాడు. ఆమె జీవితం అద్భుతంగా మారింది.

ఎస్తేరు ఒక బానిస. ఒక బానిసత్వపు బ్రతుకు బ్రతుకుతుంది. అహష్వేరోషు మహారాజుకు భార్యకొరకు  స్త్రీలను ఎంపిక చేస్తున్నారు. ఈ ఎస్తేరును కూడా రాజు కోటలోనికి తీసుకువచ్చారు. అక్కడవున్న స్త్రీలందరు రాజు నన్ను రాణీగా చేసుకోవాలి, నన్ను భార్యగా స్వీకరించాలని వారికి తోచినట్లుగా వారు అలకరించుకుంటున్నారు. ఎస్తేరు ఏలాంటి క్రీములు వాడలేదు. ఏలాంటి మేకప్‌లు వేయలేదు. షండుడైన హేగేకి అప్పగించుకుంది. హేగే ఎలాంటి అలంకారం

ధరింపజేసాడో అది తప్ప ఇక ఏదియు ఎస్తేరు కోరినది కాదు. అయితే ఆ ఎస్తేరును రాజు చూసి ఆమెను ఇష్టపడి భార్యగా స్వీకరించాడు. ఎస్తేరు దగ్గర ఏ అందం లేదు. వందలమంది కన్యకలు ఉంటే రాజు ఎస్తేరును కోరుకున్నాడు. ఎందుకో తెలుసా? ఆమె సౌంధర్యమే వేరు. అది ఆత్మసంబంధమైన సౌంధర్యం. దేవుడు ఆమె హృదయములో వున్నాడు గనుక ఆమె ముఖం ప్రకాశిస్తుంది. గనుక రాజు ఎస్తేరును తనకు భార్యాగా, రాణీగా ప్రకటించాడు.

గనుక భయపడకుడి. ఎండిపోయిన ఎడారిలాంటి నీ జీవితములో నీ కుటుంబములో దేవుడు గొప్ప కార్యాలు చేస్తాడు. శపించబడిన నీ జీవితాన్ని నూతన పరుస్తాడు. **పశువులారా, భయపడకుడి, గడ్డిబీళ్లలో పచ్చిక మొలుచును, చెట్లు ఫలించును, అంజూరపు చెట్లును, ద్రాక్షాచెట్లు సమృద్ధిగా ఫలించును (యోవేలు 2:21).** అంతేకాదునీ పాడిపంట పశువులను, నీ తోటలను దేవుడు ఆశీర్వదిస్తానని సెలవిస్తున్నాడు. నీ పంటపొలాలు తోటలు, పశువుల గురించి, ఉద్యోగం వ్యాపారం నీ కుటుంబం నీ పిల్లల గురించి భయపడకు. దేవుడు నీ యావదాస్తిని ఆశీర్వదిస్తానని వాగ్ధానం చేస్తున్నాడు.

**దేశమా, భయపడక సంతోషించి గంతులు వేయుము, యెహోవా గొప్ప కార్యములు చేసెను (యోవేలు 2:21).**

అందుకే నీవు గంతులు వేయాలి, నీవు సంతోషించాలి. దేవుని సన్నిధిలో సంతోషించు ఆనందించు, గంతులు వేయు ఏందుకంటే మన దేవుడు గొప్ప కార్యాలు చేయబోతున్నాడు. నమ్ముట నీవలన అయితే నమ్మువానికి సమస్తము సాధ్యమే. మాట ఇచ్చిన దేవుడు మాట తప్పడు. అబద్దమాడడు. నీకు మాట ఇస్తున్నాడు నేను గొప్పకార్యాలుచేయబోతున్నానని. అలాగే నీ సంఘములో, నీ కుటుంబములో గొప్పకార్యాలు చేయును గాకా. ఆమెన్...

## సాక్ష్యము | నీ వాక్యము నన్ను బ్రతికించి యున్నది

నాపేరు జోయెల్, మా గ్రామం చించోలి (బి), జిల్లా ఆదిలాబాదు. మాది హైందవ కుంటుంబం. నేను ఒకప్పుడు భయంకరమైన విగ్రహారాధికుడను. లోక సంబంధంగా జీవించేవాడిని. నా చిన్న తనం నుండి మా బంధువుల ఇళ్లలో జరిగే క్రిస్టమస్ పండగ సంధర్భములో వెళ్లేవాడిని. అలా యేసుక్రీస్తు గురించి తెలిసుకున్నాను. కాని ఈలోకంలో ఉన్న దేవుళ్ళందరిలో ఆయన ఒక దేవుడనుకునేవాడిని. అలా చర్చికి అప్పుడప్పుడు వెళ్ళడం ప్రారంభించాను. 2014సం॥లో నిస్సీ ప్రార్థన మందిరానికి ఎప్పుడైతే వచ్చానో అప్పుడే ఆరాధన అంటే ఏమిటో? దేవున్ని ఇంతలా ఆరాధిస్తున్నారే అని చూసి ఆశ్చర్యపోయాను. అలా ప్రతివారం చర్చికి రావడం ప్రారంభించాను. చర్చికివస్తే మనస్సు చాలా నెమ్మదిగా ఉండేది. ఆరాధనలో పాటలు వాక్యం విని చాలా ఆధరణ పొందేవాన్ని. చాలా బాధల్లో, అప్పుల్లో, నిరాశలో, అసమాధానంతో ఉన్న నన్ను దేవునియొుక్క వాక్యం నన్ను ఆదరించింది. దేవుడు నన్ను ధైర్యపరుస్తూ పి.జి విద్య చదవడానికి ఆ సం॥లోనే సహకరించాడు. డిగ్రీ తర్వాత ఆర్థిక ఇబ్బందులతో, అనాసక్తితో 2 సం॥లు చదువు మానేశాను. కాని దేవుడు ఉన్నత విద్య చదవడానికి సహకరించాడు.

అదే సం॥ (2014)లో మా అమ్మ చేతబడి శక్తులతో పీడింపబడసాగింది. యేసయ్య నాకు తోడు ఉన్నాడని మా అమ్మను బాగుచేస్తాడని చర్చికి తీసుకెళ్ళినప్పుడు అద్భుతంగా మా అమ్మను దేవుడు ముట్టి బాగుచేసాడు. మా అమ్మను బాగుచేసిన యేసయ్య మహిమను నాయొుక్క చెల్లెళ్ళు కళ్ళారాచూసి వారు చర్చికి రావడం ప్రారంభించారు. అలా మా కుటుంబంలో ముగ్గురం రక్షణపొందాము. దేవుడు మా కుటుంబములో శాంతి సమాధానము నింపాడు.

అలాగే 2016 సం॥లో దైవజనుల ఆలోచన మేరకు నేను పాడిపరిశ్రమ

ఏర్పాటు చేసుకుందామని లోన్‌కొరకు దరాఖాస్తు చేసుకున్నప్పుడు దేవుడు అద్భుతంగా నాకు 2లక్షలరుణం ఇప్పించాడు. లోన్ విషయంలో తీవ్రపోటి ఉన్నప్పటికి నాకు లోన్ దయచేసాడు. ఇప్పుడు దేవుడు ఏర్పాటుచేసిన పాడిపరిశ్రమ ద్వారా పాల వ్యాపారం చేస్తూ, అనేకరకాల అప్పులు కట్టుకోగలుగుతున్నాను. అప్పులన్ని దేవుడే తీర్చివేస్తున్నాడు. లోకసంబంధంగా జీవించే నన్ను ఆదరించి తన మాట ద్వారా నా జీవితాన్ని సరిచేసిన దేవునికి వేలకోట్ల స్తుతులు చెల్లిస్తున్నాను. నా జీవితంలో నేను సాధించిన విజయం ఏమిటంటే మెరిట్‌లు, ర్యాంకులు, ఉత్తీర్ణతలు కాదు కాని "నిజమైన దేవుడు" ఎవరో తెలుసుకున్నాను. ఇది నాకెప్పటికి సంతోషకరమైన గొప్ప విషయం. యేసుక్రీస్తు ప్రభువును తెలుసుకున్నప్పుడే ఒకవ్యక్తి సాధారణ స్థితినుండి అసాధారణ స్థితికి చేరగలడని తెలుసుకున్నాను. యేసయ్య నా జీవితములో మా కుటుంబములో ఎన్నోమేలులు చేస్తూనే వస్తున్నాడు. దేవునికి మహిమకలుగును గాకా!

ఈ సాక్ష్యాన్ని దేవుడు దీవించునుగాకా!! ఆమెన్...

**గమనిక :**

* ఈపత్రిక మీకు ఆశీర్వాదకరముగా ఉన్నట్లయితే ఇతరులకు పరిచయం చేయండి.
* మీ అడ్రస్‌ను ఈ మొబైల్ నంబర్‌కు 9390011485 - S.M.S చేసినచో మీకు పత్రిక పంపించబడును.
* లేదా మీ ఈమేయిల్ ఐడి (E Mail ID) పంపినచో మీకు మేయిల్ చేయబడును.

**ఈ పరిచర్య నిమిత్తం కానుకలను, చెక్కులను, డిడిలను**
**ఈ క్రింది అడ్రస్సుకు పంపగలరు**

**M.Jayaraju SBI-Bank Branch: Nirmal**
**A/c No: 31665876753 IFSC Code: SBIN0006405**

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా
7. స్తోత్రార్పణ

NEW

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. దేవుని ఆత్మను నెమ్మది పరచుట
14. పైకి లేపు వాడు
15. శిత్తీము లోయ 1
16. శిత్తీము లోయ 2
17. యాకోబులో వంకరతనము లేదు
18. యాకోబు
19. బలవంతులుగా మార్చే దేవుడు
20. మీరు దేవుని వ్యవసాయమునైయున్నారు

## పస్రంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2. పరిశుద్ధత గుర్చి దర్శనము
3. రమ్యమైన గుడారము
4. దహించు అగ్ని
5. ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీన మనస్సు తో చేసిన ప్రార్థన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉధ్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

నూతనముగా విడుదల
చేయబడిన పుస్తకము
"బ్రతుకు బ్రతుకుగా మారుట"
కావలసినవారు సంప్రదించండి
PH:08734-240147

NEW

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం. మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal-dist. 504106**
**Phone:08734-240147, 9390011485**

**Regd. of Newspaper of India** **Regd. No. ADB/012/2012-14**
**TELTEL/2015/60909** **License to post on concessional rates**

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

**శాస్త్రీనగర్, నిర్మల్ 504106**

**ఫోన్ : 08734–240147, 9390011485**

Website: www.nissiministries.co.in

Email ID: nissi.jayadwajamu@gmail.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Edited Printed & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**